TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 277 | బుధవారం 30-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

## క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..!

## మోహన్ భాగవత్



2లో

## ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే



2లో

# టీజీఎస్పీడీసీఎల్‌లో ... విస్తృతంగా 'ప్రజాబాట'



- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు
- సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం
- టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహణ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక �డ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశానుసారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, లైన్ సిబ్బంది పాల్గొని ప్రజల మధ్యకు వెళ్లి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు (ట్రీ ప్రూనింగ్), డీటీఆర్ యార్డుల పరిశుభ్రత, సబ్‌స్టేషన్ల పరిసరాల శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కలు (క్రీపర్స్) తొలగింపు, ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు మరియు నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

2లో

### టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

- 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో కొత్త రికార్డు
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చుతున్న విద్యుత్ సంస్థలు
- తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. నేడు మధ్యాహ్నం 3:52 గంటలకు 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది.

2లో

### డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు



2లో

### న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



2లో

- కేటీఆర్ సహ నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారు... న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు...

### మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:



2లో

హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.




2లో

### ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

తిరుపతి: ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్‌లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను ఇబ్బంది పెట్టడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్..

## జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు



2లో

- కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందన్న చంద్రబాబు
- పల్లె పండుగ 3.0కు రూ.11,085 కోట్లు
- గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లకు చర్యలు
- గ్రామీణాభివృద్ధిలో పవన్ కీలక మార్పులు
- ఉదయగిరిని పండ్లతోటల హబ్‌గా మారుస్తామని వెల్లడి

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

# హామీలు అమలు చేయకుండా అసత్య ప్రచారాలు ఏమిటి...?

**- సీఎం రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలి**

ముస్తాబాద్/ సెప్టెంబర్ 29 ప్రజా దివాస్

అసెంబ్లీలో ప్రకటించిన విధంగా సిరిసిల్లలో 8,000 ఎకరాలు 2400 ఎకరాల భూమి పైన శ్వేత పత్రం విడుదల చేయాలని ముస్తాబాద్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ వెయ్యి రోజుల పాలనలోసిరిసిల్లకు ఏం చేసినావ్ అని వస్తున్నావ్ కనీసం ఇప్పుడైనా ఏం చేస్తావో బహిరంగ సభలో ప్రజలకు చెప్పాలని, సిరిసిల్ల నియోజకవర్గ 420 హామీలపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలి నేడు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించనున్న బహిరంగ సభలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం తులం బంగారం ఎక్కడ?పెన్షన్ ఎక్కడ?రైతు భరోసా ఎక్కడ?ఉద్యోగాలు ఎక్కడ?వికలాంగులకు స్కూటీలు ఎక్కడ? మహిళలకు నెలకు ?2,500 ఎక్కడ?ఆటో కార్మికులకు ఇచ్చే సాయం ఎప్పుడు?అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు కరెంట్ సమస్యలతో పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీళ్లు పెడుతున్నాడు. నీళ్లు లేక బోర్లు ఎండిపోతున్నాయి. పంటలు యూరియా దొరకత తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పంటలు చేతికందక ముందే నష్టపోతున్న రైతులు రోడ్డెక్కుతున్నాడు. కానీ ప్రభుత్వం మాత్రం సభల ఏర్పాట్లలో బిజీగా ఉందని విమర్శించారు.గురుకులాల్లో విద్యార్థుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు పంపాలా? భయపడాలా? అనే పరిస్థితి ఉందన్నారు.ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న యువతకు నోటిఫికేషన్లు, ఉద్యోగ నియామకాలపై స్పష్టత కావాలన్నారు.పీఆర్సీ, డీఏల కోసం పలువురు ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని, వారి సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఒకవైపు రైతు కన్నీరు...మరోవైపు నిరుద్యోగి ఆవేదన...ఇంకోవైపు ఉద్యోగి నిరీక్షణ...ఇన్ని వర్గాల సమస్యలు ఉన్న సమయంలో ప్రభుత్వం ఏ దిశగా వెళ్తోందని ప్రశ్నించారు.ప్రజల ఇళ్లలో చీకటి ఉంటే ప్రభుత్వ సభా వేదికల వెలుగులు ఎందుకు?రైతు పొలంలో నీరు లేకపోతే రాజకీయ సభలకు ఇన్ని ఏర్పాట్లు ఎందుకు?యువత చేతిలో ఉద్యోగ నియామక పత్రం లేకపోతే అధికార పార్టీ చేతిలో ప్రచార పత్రాలు ఎందుకు?ఉద్యోగులు జీతం, డీఏ, పీఆర్సీ కోసం ఎదురుచూస్తుంటే పాలకులకు రాజకీయ సభలే ప్రాధాన్యమా? అని ప్రశ్నించారు.ప్రజల కన్నీళ్లకు సమాధానం సభలు కావు... పరిష్కారాలు కావాలి.ప్రజల సమస్యలకు సమాధానం మైకులు కాదు...చేతల్లో కనిపించే పాలన కావాలి.



తెలంగాణ సమస్యలపై దృష్టి పెట్టకుండా సిరిసిల్ల సభకు ప్రాధాన్యత ఇస్తే...ఎటు పోతోంది తెలంగాణ? ఎవరి కోసం నడుస్తోంది ఈ ప్రభుత్వం?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఏద్దండీ నర్సింహా రెడ్డి అన్నారు.సమస్యలు గాలికి..సభకు 4 మంత్రులు, 15 మంది ఎమ్మెల్యేలు, 2 ఎమ్మెల్సీలు ఎందుకు? ప్రజల సమస్యలపై కూడా ఇదే స్థాయిలో దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో , బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, మాజీ ఉప సర్పంచ్ కొండా శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు ఆనంద్ రావు చెవుల మల్లేశం యాదవ్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు, శీలం స్వామి,మాజీ మండల కో అప్షన్ మెంబర్ అన్వర్, తాళ్ల రాజు,మాజీ ఎంపీటీసీ పడిగే ఆంజనేయులు కంచం నర్సింలు,వార్డు మెంబర్లు గౌండయ్య, శీలం పద్మ వెంకటేష్, పార్టీ నాయకులు ముక్క మల్లయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- క్షేత్రస్థాయిలో భద్రతా చర్యలను పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు**



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు మంగళవారం భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మల్టీ జోన్--× ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్, వీ.బీ. కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) ఓఎస్డీ, ఐఎస్డబ్ల్యూ డైరెక్టర్, టీజీఐసీసీసీ, సీఎం భద్రత విభాగం ఎస్పీ చక్రవర్తి, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రిహార్సల్స్ నిర్వహించారు. రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల కాన్వాయ్ రాకపోకలు, బారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఉన్నతాధికారులు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణతో పాటు రూట్‌లోని ప్రతి కీలక ప్రాంతంలో భద్రతా చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.

# సిరిసిల్ల ప్రాంతానికి ఇచ్చిన హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి**

వీర్నపల్లి సెప్టెంబర్ 29 ప్రజాదివాస్

వీర్నపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి నేతృత్వంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వస్తున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో సిరిసిల్ల నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటామని చెప్పిన సీఎం, ఇప్పటివరకు



ప్రాంత అభివృద్ధికి చేసిన పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. మహిళలకు రూ.2,500, రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు స్కూటీలు, స్కాలర్‌షిప్‌లు, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నైన్త్ ప్యాకేజీ ద్వారా చెరువులు నింపడం వంటి హామీలను అమలు చేయాలని అన్నారు.సిరిసిల్ల ప్రాంతానికి ఇచ్చిన హామీలపై శ్వేతపత్రం విడుదల చేయకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పి వెళ్లాలని రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎం పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశం అనంతరం కూడా ప్రజలు తమ ప్రశ్నలకు సమాధానాలు కోరనున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామల్ల దేవరాజు, సర్పంచులు ప్యాట్ల రవి, సుధాకర్, శ్రీకాంత్, నాయకులు శ్రీరామ్ బోయిని రవి,రఫీ, అరుణ్ కుమార్, శేఖర్, దేవరాజు, తిరుపతి, పరుశరాములు, పృద్వి,రవి పద్మయ, మహిపాల్, భరత్, దేవేందర్, తిరుపతి,రఘులు, పాల్గొన్నారు

# సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

**- మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లు, జన సమీకరణపై దిశానిర్దేశం చేశారు.వార్డుల వారీగా జన సమీకరణ బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలను సభకు తరలించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతోపాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందన్నారు.ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేసే బాధ్యతను తీసుకోవాలని, వార్డుల వారీగా సమన్వయం చేసుకుని పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

# సిరిసిల్ల సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని అర్బన్ కాంగ్రెస్ నాయకుల పిలుపు

**- SC సెల్ అధ్యక్షులు వంకాయల మహేశ్వర్ ఆధ్వర్యంలో రుద్రవరంలో ప్రెస్ మీట్..**

వేములవాడ / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం (ప్రెస్ మీట్) నిర్వహించారు. వేములవాడ అర్బన్ మండలం రాజ సెల్ అధ్యక్షుడు వంకాయల మహేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే 'చలో సిరిసిల్ల' బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని దిగ్విజయం చేయాలని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,రుద్రవరం (గ్రాూజూ చైర్మన్) పిల్లి కనకయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ బహిరంగ సభతో పాటు సుమారు 6 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించనున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20,000 కోట్ల రుణమాఫీ, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పథకాలు వంటి సంక్షేమ ఫలాలను విజయవంతంగా అందిస్తోందని వివరించారు. అలాగే వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ముంపు గ్రామాలు, మిడ్ మానేరు బాధితుల పరిహారం సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు నియోజకవర్గ నాయకుల కృషితో ప్రభుత్వం పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.234.80 కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు రూ.32 కోట్ల పైచిలుకు బాధితుల ఖాతాల్లో జమ అయ్యేలా నిధులు విడుదల చేశారని ప్రస్తావించారు. సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమయ్యే పాదయాత్రకు, కలెక్టరేట్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు వేములవాడ అర్బన్ మండల పరిధిలోని రైతులు, యువత, మహిళలు, చేనేత కార్మికులు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా



తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వేడుకున్నారు. ఈ మీడియా సమావేశంలో పిల్లి కనకయ్య గౌడ్ (గ్రాూజూ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్), కృష్ణదేవరావు (మాజీ పాక్స్ ఛైర్మెన్), నాయకులు భూమేష్ గౌడ్, తాడేం శ్రీనివాస్, గాలిపెల్లి రవీందర్, బెజుగం దేవరాజు, కుస శ్రీనివాస్, వంకాయల జ్యోతి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్లను ప్రధాని మోడీని,అవమాన పరిచారని

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**





ముస్తాబాద్/ సెప్టెంబర్ 29 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం ముందర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీని హిందూ దేవుళ్లను అవమానపరిచాడంటూ ముస్తాబాద్ మండల బిజెపి మండల శాఖ అధ్యక్షులు సౌల్ల క్రాంతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం సౌళ్ళ క్రాంతి మాట్లాడుతూ.... కుల మతాలకు అతీతంగా ఉండాల్సిన ముఖ్యమంత్రి కేవలం ఒక వర్గం ఓట్ల కోసం మెజారిటీ హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ నరేంద్ర మోడీ విష్ణు భక్తుడని శివుడిని పూజించడంటూ చౌకబార్ రాజకీయం చేయడం సరికాదన్నారు. శివుడిని పూజించే వాళ్లంతా ద్రవిడులని విష్ణు భక్తులంతా ఆర్యులని భారతీయులను విడదీస్తూ మాట్లాడడం సమంజసం కాదన్నారు. మెజారిటీ హిందువుల మనోభావాలు కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీలోని నాయకులకు కేవలం ఓ రాజకీయ అంశంగా మారుతుందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారపు సంతోష్ రెడ్డి చిట్నేని శ్రీనివాసరావు దీటి సత్తయ్య గుండవేని తిరుపతి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములపై ప్రకటన చేయాలి.

**- బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**



వీర్నపల్లి సెప్టెంబర్ 29 ప్రజాదివాస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పేరుతో గతంలో ఎస్సీ ఎస్టీలకు డిక్లరేషన్ ప్రకటించి వారి అభ్యున్నతికి అసైన్డ్ భూములను, లావుణి పట్టాలను రెగ్యులరైజేషన్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇంతవరకు ఆ యొక్క హామీ నెరవేరలేదని వెంటనే అమలు చేయాలని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీల భూములను పునరుద్ధరించి సమాన హక్కులు కల్పించకపొగ అదే రైతుల భూములు కంపెనీల పేరుతో భూముల్ని గుంజుకోవడం సరికాదు అన్నారు. అసైన్డ్ భూములను ఎన్నో ఏళ్లుగా కాస్తులో ఉంటూ సాగు చేసుకుంటున్న రైతుల్ని రైతుల భూములకు సమాన హక్కులు కల్పించి అమ్మకం, కోనుగో లుకు అవకాశం కల్పించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్న హామీని తుంగలో తొక్కి పాలన సాగిస్తున్నారు అని దుయ్యబట్టారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ జనాభా అధికంగా ఉన్నందున ముందుగా ఈ ప్రకటన చేయాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడు. పేద ఎస్సీ, ఎస్టీ రైతులకు ఒక న్యాయం దొరలకు ఒక న్యాయమా అని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల జాడే లేదన్నారు. ఇప్పటికైన ఎన్నికల హామీలను నిలబెట్టుకొని ఎస్సీ,ఎస్టీల పక్షపాతి అని నిరూపించుకోవాలి అని హితవు పలికారు.

# సిరిసిల్ల సీఎం సభపై వేములవాడ బీఆర్ఎస్ సమరశంఖం!

## ప్రజాదివాస్ స్పెషల్ ఎడిషన్

**- 8 వేల ఎకరాల ఆరోపణలు నిరూపించాలి**
**- ధైర్యముంటే కేటీఆర్‌పై పోటీ చేసి గెలవాలి**
**- వేములవాడకు రూ.50 కోట్లు.. రాజన్న ఆలయానికి రూ.200 కోట్లు ఇవ్వాలి**
**- మిడ్ మానేరు బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించాలి**

వేములవాడ / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో వేములవాడ పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన, ప్రభుత్వ హామీల అమలు, వేములవాడ అభివృద్ధి, మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సిరిసిల్లకు వస్తున్న ముఖ్యమంత్రికి వేములవాడ పట్టణ బీఆర్ఎస్ తరఫున స్వాగతం పలుకుతున్నామని, అయితే ఈ పర్యటనలో వేములవాడకు సీఎం ఎలాంటి నిధులు ప్రకటిస్తారో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని నాయకులు తెలిపారు.

**8 వేల ఎకరాలపై ఆధారాలు చూపాలి**

అసెంబ్లీ వేదికగా ప్రతిపక్షంపై చేసిన 8 వేల ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జా ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.

**సిరిసిల్ల అభివృద్ధిపై ప్రశ్నలు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి విద్య, వైద్యం, వ్యవసాయం, రోడ్లు, మౌలిక వసతుల రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని నాయకులు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, మెడికల్ కాలేజీ, అగ్రికల్చర్ కళాశాల తదితర సంస్థలకు నిధులు కేటాయించామని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం సిరిసిల్లకు గతంలో కంటే ఎక్కువ నిధులు తీసుకువస్తుందా? అని ప్రశ్నించారు.

**"ధైర్యముంటే కేటీఆర్‌పై పోటీ చేయాలి"**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేయడం కాకుండా ధైర్యముంటే ఆయనపై పోటీ చేసి గెలవాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు సవాల్ చేశారు.

**ఆరు గ్యారెంటీలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, మహాలక్ష్మి, పెన్షన్ల పెంపు తదితర అంశాల్లో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**మిడ్ మానేరు నిర్వాసితులకు న్యాయం చేయాలి**

మిడ్ మానేరు ప్రాజెక్టు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ



కింద పరిహారం, పునరావాస సహాయం అందాల్సిన బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సంకేపల్లి పరిహార బాధిత కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**వేములవాడకు రూ.50 కోట్లు.. రాజన్నకు రూ.200 కోట్లు**

సిరిసిల్ల సీఎం సభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వేములవాడ పురపాలక సంఘానికి రూ.50 కోట్లు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.వేములవాడ పట్టణ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిడ్ మానేరు నిర్వాసితుల హామీలు వెంటనే అమలు చేయాలి: సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ డిమాండ్

**- హామీలు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిక ,వేములవాడ అర్బన్ బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్**

వేములవాడ / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు మిడ్ మానేరు నిర్వాసితులకు రూ.5,04,000 పరిహారం, ఉపాధి అవకాశాలు కల్పించడం, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాసితులను మోసం చేసిందని విమర్శిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అప్పట్లో హామీ ఇచ్చిందన్నారు.అయితే ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా నిర్వాసితులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ నిర్వాసితుల సమస్యలపై ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రభుత్వాన్ని హెచ్చరించడంతో కొంతమేర నిధుల మంజూరుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ మిగిలిన సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరించాలని కోరారు.లేదంటే బీజేపీ పార్టీ నిర్వాసితులకు



అండగా నిలిచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రెడ్డవేని రాజు, కొమిరె అంజన్న, అంజన్న యాదవ్, పోచంపల్లి భాను, కంసాని రాము, తిప్పరవేణి రాజు, పెరంగని మల్లేశం, గణేష్, సంజీవ్ రెడ్డి, దామోదర్, రెడ్డవేని శ్రీనివాస్, ఎడ్ల హరీష్, చొక్కాల ప్రశాంత్, గడ్డి ప్రశాంత్, ముడికే రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి.

**- 1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు.**
**- బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి**
**- భద్రతా విధులపై దిశానిర్దేశం జిల్లా ఎస్పీ మహేష్ బి .గితే.**





రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)

రేపు (బుధవారం) రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నుందు సమావేశమైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, తదితర భద్రత అంశాలపై పలు సూచనలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా బందోబస్తు 12 సెక్టార్లుగా విభజించి సుమారు 1600 (అదనపు ఎస్పీ లు 02, డిఎస్పీ లు 15 , సిఐ/ఆర్ఐ 50 ఎస్ఐ/ఆర్ఎస్ఐ లు 148 , ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 328 , కానిస్టేబుల్ లు 482 , మహిళ సిబ్బంది 121 , హోమ్ గార్డ్స్ 196 , బెటాలియన్ సిబ్బంది 60 , డిస్టిక్ గార్డ్స్ 190 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు,సిబ్బందికి కేటాయించిన డ్యూటీ పాయింట్స్ లలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని , ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో, ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహిచాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన డిఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

**- రేవంత్ సభతో కేటీఆర్ కౌంట్‌డౌన్ ప్రారంభం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- రాజన్నకు చేసిన మోసానికి కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి: కాంగ్రెస్**




ప్రజాదివాస్
సిరిసిల్లలో ఈ నెల 30న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, విజయరమణారావు, వేముల వీరేశం, మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. సభా ప్రాంగణం, ర్యాలీ మార్గం, ప్రజల కోసం చేపడుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు లక్ష మందితో సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. "రేవంత్‌రెడ్డి సభ అనగానే కేటీఆర్‌లో భయం మొదలైంది.. కేటీఆర్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది" అంటూ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ భూముల వ్యవహారాలు, పాలనా తీరుపై సభ వేదికగా ప్రజలకు వివరిస్తామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి సభలో వివరిస్తారని తెలిపారు.

**రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రస్తావన**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.250 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాజన్నకు గతంలో జరిగిన అన్యాయంపై కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు కోరారు.

# నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలి

**- 53 రోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకోరా**
**- మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్**

గంగాధర మండలం / సెప్టెంబర్ 29 (ప్రజాదివాస్)



నారాయణపూర్ గ్రామాన్ని వెంటనే ముంపు గ్రామంగా ప్రకటించి, బాధితులకు న్యాయం చేయాలని మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ ప్రజలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 53 రోజులుగా నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ పాలకులు స్పందించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. సీఎం సభ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలి సిరిసిల్లలో రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ జరగనున్న నేపథ్యంలో నారాయణపూర్ ముంపు బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కరుణాకర్ కోరారు. 53 రోజులుగా గ్రామస్తులు ఆందోళన చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దీక్షా శిబిరాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యపై తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపూర్‌ను పూర్తిస్థాయిలో ముంపు గ్రామంగా గుర్తించి, బాధితులకు తగిన పరిహారం అందించే వరకు గ్రామస్తులకు అండగా పోరాటాలు కొనసాగిస్తామని అక్కెనపల్లి కరుణాకర్ స్పష్టం చేశారు.

# ప్రజాసేవకు బలమైన వేదికగా ఆధార్ పార్టీ

**- తెలంగాణ రాష్ట్రంలో 2029 ఎన్నికల్లో ఆధార్ పార్టీ జెండా ఎగరడమే ప్రధాన లక్ష్యం**
**- ప్రజా సేవకు బలమైన వేదికగా ఆధార్ పార్టీ**
**- ఆధార్ పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంలో డా. ఈడా శేషగిరిరావు**




ప్రజాదివాస్
తెలంగాణ రాష్ట్రంలో 2028 ఎన్నికల్లో ఆధార్ పార్టీ జెండా ఎగరడమే ప్రధాన లక్ష్యమని, ప్రజా సేవకు బలమైన వేదికగాఆధార్ పార్టీ ఉంటుందని ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా .ఈడా శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో సయ్యద్ జమీల్ అధ్యక్షతన జరిగిన ఆధార్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీటికి సరైన ప్రత్యామ్నాయం ఆధార్ పార్టీయేనని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై పనిచేయాలి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని శేషగిరిరావు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ నిధులు పూర్తిస్థాయిలో ఆయా వర్గాల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ప్రజా సమస్యలపై పనిచేసే బలమైన వేదికగా ఆధార్ పార్టీని తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2029 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో ఆధార్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంబోజి బుచ్చయ్య, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు బండ రాజారావు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్, పఠాన్ కరిష్మా, ఆర్గనైసింగ్ సెక్రటరీ తోడేటి దుర్గా ప్రసాద్ , చేరికల కమిటీ ఛైర్మన్ గుణగంటి శ్రీనివాస్ , ఆదార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరావు గౌడ్ వివిధ జిల్లా ల అధ్యక్షులు మరియు వివిధ నియోజకవర్గల ఇంచార్జు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 12

# చంద్రగిరికి వాటర్ ప్లాంట్, వైకుంఠ రథం కేటాయించాలి



**- ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులను కలిసిన చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన**
**- గ్రామ మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని చెన్నమనేని వికాస్ రావు, దీపలకు విజ్ఞప్తి**

వేములవాడ / సెప్టెంబర్ 19 (ప్రజాదివాస్)
వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని ప్రతిమ ఫౌండేషన్ అధినేతలు చెన్నమనేని వికాస్ రావు, దీపలను సర్పంచ్ ముత్త సంజన మహేష్ కోరారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంచినీటి ప్లాంట్‌ను విరాళంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తే ప్రజల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అలాగే గ్రామంలో ఎవరైనా మృతి చెందిన సమయంలో అంత్యక్రియల కోసం మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించేందుకు ప్రత్యేక వాహనం అందుబాటులో లేక కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. వాహన సదుపాయం లేకపోవడంతో ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అంతిమ యాత్ర నిర్వహణ మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని కూడా విరాళంగా సమకూర్చాలని కోరారు. వాటర్ ప్లాంట్, వైకుంఠ రథం అందుబాటులోకి వస్తే చంద్రగిరి గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచ్ ముత్త సంజన మహేష్ తెలిపారు. గ్రామస్థుల అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి సహకరించాలని ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజల మౌలిక వసతుల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకొచ్చి తోడ్పాటు అందించాలని కోరారు.

# నకిలీ డాక్టర్లు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం..?

**- అర్హతలు, అనుమతులు లేకుండానే వైద్యం..?**
**-ఫీజులు, పరీక్షల పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నారంటూ గ్రామస్థుల ఆరోపణలు**



ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా దోంగ్లీ మండలంలోని పలు గ్రామాల్లో అర్హతలు, అనుమతులు లేని వ్యక్తులు వైద్యం చేస్తున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా లింబూర్ గ్రామంలో కొందరు వ్యక్తులు వైద్యులుగా చలామణి అవుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వైద్య సేవల పేరుతో ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. లింబూర్ గ్రామంతో పాటు చిన్న తాక్లీ, పెద్ద తాక్లీ, సిర్పూర్ తదితర గ్రామాల్లోనూ కొందరు వ్యక్తులు తిరుగుతూ వైద్యం చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోజువారీగా పెద్ద మొత్తంలో వైద్య వ్యాపారం సాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే ఆర్ఎంపీలు. భారీగా వసూళ్లు? కొంతమంది తమను ఆర్ఎంపీ వైద్యులుగా పేర్కొంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, చికిత్స, పరీక్షలు, బిల్లుల పేరుతో ఒక్కో వ్యక్తి నుంచి రూ.500 నుంచి రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సరైన వైద్య సదుపాయాలు, వసతులు లేకపోయినా ఫీజులు మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం అర్హతలు లేని వ్యక్తులు వైద్యం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు చికిత్స పేరుతో ప్రజలను ఆకర్షించి, డబ్బే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల తనిఖీలు చేపట్టాలని డిమాండ్ దోంగ్లీ మండలంలోని లింబూర్‌తో పాటు ఇతర గ్రామాల్లోనూ వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తుల అర్హతలు, రిజిస్ట్రేషన్లు, అనుమతులు, క్లినిక్‌ల నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వన దేవతల సన్నిధిలో... "ప్యారడైజ్" మూవీ టీం

ప్రజాదివాస్
ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని మేడారానికి చేరుకున్న 'ది ప్యారడైజ్' సినీ బృందానికి గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం నాని తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించారు. గద్దెల ప్రాంతానికి చేరుకున్న సినీ బృందానికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాని సమ్మక్క-సారలమ్మ తల్లులకు పసుపు, కుంకుమ, చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నానితో పాటు మరో నటుడు సంపూర్ణేష్ బాబు, సినీ నిర్మాత సుధాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తదితరులు ఉన్నారు



# దుబ్బాకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ప్రజాదివాస్

ధర్పల్లి మండలంలోని దుబ్బాక గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ 12 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదరి పోతున్న,సంతోష్ రెడ్డి, ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఆర్ఎంపీ పిఎంపి ల 'అడ్డగోలు' వైద్యం..
# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

**- కిరాణా దుకాణాలు గా మారిన ఆర్ఎంపి పిఎంపి వసూళ్లు**

ప్రజాదివాస్

ఆర్మూర్ మండలం మరియు గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్మూర్ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరైన అర్హతలు, అనుమతులు లేకుండానే క్లినిక్లను ఏర్పాటు చేసి, ఆసుపత్రుల తరహాలో చికిత్స అందిస్తున్నారనే విమర్శలు ఆర్మూర్ మండలంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన కేంద్రాలు అనధికార ఆసుపత్రులుగా వ్యక్తమవుతోంది. మారుతున్నాయనే ఆందోళన ఆర్మూర్ మండలం లో దాదాపు 40 మందికి పైగా ఆర్ఎంపీ పిఎంపి లు ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు మాత్రమే మారుమూల గ్రామాల్లో ఉదయం, సాయంత్రం తిరుగుతూ క్లినిక్ కే ఇల్లుగా మార్చారు ? ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు ప్రత్యేకంగా క్లినిక్లను ఏర్పాటు చేసుకుని వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పరిధి దాటి 'కార్పొరేట్' వైద్యం ఆర్మూర్ మండల పరిధిలో పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు నిబంధనలను ఉల్లంఘిస్తూ తమ పరిధికి మించి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణ జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలతో వచ్చే రోగుల నుంచి ఓపీ ఫీజుల పేరుతో వందల రూపాయలు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కొన్ని క్లినిక్లలో అనధికారికంగా బెడ్లు ఏర్పాటు చేసి, రోగులకు సెలైన్లు ఎక్కించడం, ఐవీ క్యాన్యులాలు ఏర్పాటు చేయడం, వివిధ రకాల ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి చికిత్సలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రథమ చికిత్స అందించిన అనంతరం అవసరమైతే పీహెచ్సీ లేదా సంబంధిత ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి ఉండగా, కొందరు ఆర్ఎంపీ పిఎంపి లు తమ పరిధిని దాటి చికిత్స అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్లినిక్లలోనే ఫార్మసీలు.. ప్రిస్క్రిప్షన్ల దందా! కొన్ని ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల్లోనే మందుల దుకాణాలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో సొంత లెటర్హెడ్లపై ప్రిస్క్రిప్షన్లు రాస్తూ, తమ వద్దే మందులను విక్రయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రోగి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా అంచనా వేయకుండానే వివిధ మందులు, యాంటీబయాటిక్స్ వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన వైద్య పర్యవేక్షణ



లేకుండా చికిత్స చేయడం వల్ల రోగుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల తనిఖీలు ఎక్కడ?

ఆర్మూర్ మండలం లో నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత వైద్యారోగ్య శాఖ అధికారులు, స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్లపై తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్నట్లు, అనుమతులు లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా కోరుతున్నారు. తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలల లో యోగా బోధనకు అర్హత కలిగిన యోగా గురువులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కి వినతిపత్రం అందజేత**



ప్రజాదివాస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల లో యోగా క్లాసులు బోదించేందుకు వ్యాయామ ఉపాధ్యాయుల కు (రాజు) బాధ్యతలు అప్పగించటం అభ్యంతరకరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గత సంవత్సరం ప్రతి పి.యం.శ్రీ. పాఠశాల ల లో అర్హత కలిగిన యోగా గురువు లను నియమించు కొని పిల్లల కు యోగ విద్య ను బోధించారు నెలకు 12500 వేతనం తో గత సంవత్సరం కొంత మంది యోగా గురువు లను నియమించారు యోగ గురువులను తెలంగాణ ప్రభుత్వం ప్రతి పి.యం.శ్రీ. పాఠశాలల లో ఉద్యోగం ఏర్పాటు చేసి యోగ విద్యను బోధిస్తున్నారు అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా యోగ విద్య కు గురువులు గా అనుభవం అర్హత కలిగిన యోగా గురువు లను అపాయింట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ మేరకు నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది

# జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా సుంకరి రంగన్న నియామకం

**- పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: సుంకరి రంగన్న..**



ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సుంకరి రంగన్న గతంలో భారతీయ జనతా యువమోర్చాగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా విడిసి కన్వీనర్ గా రెండుసార్లు కౌన్సిలర్, గా మూడుసార్లు జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్గ, ఈరోజు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు సుంకరి రంగన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిల పైసి బోర్డు పల్లె గంగారెడ్డి కి సుంకరి రంగన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తననియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుంకరి రంగన్న మాట్లాడుతూ.. బీజేపీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఓబీసీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సుంకరి రంగన్న తెలిపారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.సుంకరి రంగన్నకు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పదవి లభించడంతో ఆర్మూర్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగన్నకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతమై అధికారంలోకి రావడం ఖాయమని సుంకరి రంగన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# బండారుగుంపు ఐటీడీఏ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

ప్రజాదివాస్

సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ దుర్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ అశ్వారావుపేట, మండలంలోని బండారుగుంపు ఐటీడీఏ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యాభ్యాసంలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో బొల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పెనుబల్లి రవికుమార్, కనితి పాపయమ్మ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీబీపేటలో శిథిలావస్థకు చేరిన వంతెన..

**-వెంటనే మరమ్మతులు చేపట్టాలి..**
**-ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు**

ప్రజాదివాస్

గతేడాది కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బీబీపేట మండల పరిధిలోని వంతెనకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ప్రభుత్వం, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని తాజా మాజీ ఎంపీటీసీ భర్త, ముదిరాజ్ నాయకుడు కొరివి నర్సింహులు ఆరోపించారు.దెబ్బతిన్న వంతెనపై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు భారీ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో వంతెన మరింత బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు కురిసే సమయంలో నీటి ప్రవాహం కారణంగా వంతెన లోపలి భాగం మరింత దెబ్బతిని కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వంతెన సమస్యపై గతంలో పలుమార్లు వార్తలు ప్రచురితమైనప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వంతెనను పలుమార్లు పరిశీలించి వెళ్లినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తెలిపారు.ఈ మార్గం బీబీపేట మండలానికి ప్రధాన రహదారి కావడంతో వంతెన కూలిపోతే ఇస్సానగర్, ఉప్పరపల్లి, తుజాల్‌పూర్, షేర్‌బీపేట, రాంపూర్, నస్కల్, యాడారం, జనగామ, చిత్రంపల్లి తదితర గ్రామాలకు రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు.వంతెన పూర్తిగా కూలిపోయిన తర్వాత కొత్తగా నిర్మాణం చేపట్టడం కంటే ముందుగానే అవసరమైన నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని కొరివి నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే బలమైన కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్





చేశారు. అలాగే వంతెనపై భద్రతా చర్యలు చేపట్టి, రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు.

4

# క్రీడలతోనే యువతలో ఉత్సాహం,ఆరోగ్యం

**- తెలంగాణ యూనివర్సిటీ స్పోర్ట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**- మహిళల చెస్ టోర్నమెంట్ ప్రారంభం**

ప్రజాదివాస్

క్రీడలపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్పోర్ట్స్ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మినీ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ.. స్పోర్ట్స్ క్యాలెండర్ క్రీడాకారులకు దిక్సూచిలా ఉపయోగపడుతుందని అన్నారు. క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల్లో చదువుతున్న క్రీడాకారులు పోటీల తేదీలను ముందుగానే తెలుసుకుని, అందుకు అనుగుణంగా సాధన చేసేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు మాట్లాడుతూ.. ప్రస్తుత జెన్--జీ యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం తమకు ఇష్టమైన క్రీడలో సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. అనంతరం మహిళల ఇంటర్ కాలేజీ చెస్ టోర్నమెంట్--కమ్ సెలెక్షన్స్‌ను వైస్‌చాన్స్‌లర్ ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎంపికయ్యే క్రీడాకారులు నవంబరు 9 నుంచి 12 వరకు హైదరాబాద్‌లోని వోక్సెన్ యూనివర్సిటీలో జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో



ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి, యూనివర్సిటీ ఈసీ సభ్యుడు ప్రొఫెసర్ ఆంజనేయులు తూటా, అధ్యక్షులు డాక్టర్ ఎ. పున్నయ్య, పీఆర్వో డాక్టర్ కె.వి. రమణాచారి, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఆర్. నేత, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రొఫెసర్ బాలమణి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సౌజన్య, శ్రావణి, రూప, జూనియర్ అసిస్టెంట్ జాదవ్ నరేష్, క్రీడాకారులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్రీడా భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- నాణ్యతలో రాజీ వద్దు పనులను త్వరగా పూర్తి చేయాలి**

**- నిర్మాణ పనులను పరిశీలించిన తెలంగాణ యూనివర్సిటీ వీసీ**

ప్రజాదివాస్



తెలంగాణ యూనివర్సిటీలో నిర్మిస్తున్న నూతన క్రీడా భవన నిర్మాణ పనులను వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు మంగళవారం పరిశీలించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరితో కలిసి నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన వీసీ.. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ క్రీడా భవన నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడరాదని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టడంతో పాటు, పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులు, క్రీడాకారులకు ఉపయోగపడేలా క్రీడా భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వీసీ వెంట యూనివర్సిటీ ఈసీ సభ్యుడు ప్రొఫెసర్ ఆంజనేయులు, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్, ఇంజనీర్ వినోద్ తదితరులు ఉన్నారు.

# రోబోటిక్ సాంకేతికతతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు..

**- వెయ్యికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు: డాక్టర్ వినయ్ కుమార్**

ప్రజాదివాస్

గత 35 సంవత్సరాలుగా యశోద ఆసుపత్రి ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందిస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తోందని వైద్యులు తెలిపారు. గతంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు క్లిష్టమైన ప్రక్రియగా ఉండేవని, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానంతో మరింత కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఏర్పడిందని డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. రోగి మోకాలి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, అందుకు




అనుగుణంగా శస్త్రచికిత్సను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించవచ్చని వివరించారు. తాను ఇప్పటివరకు వెయ్యికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ వినయ్ కుమార్ వెల్లడించారు. శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగుల నుంచి సంతృప్తికరమైన స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న కామారెడ్డి ప్రాంతానికి చెందిన రాజారెడ్డి, అంతంపల్లికి చెందిన రాకేష్ తమ అనుభవాలను విలేకరులతో పంచుకున్నారు. డాక్టర్ వినయ్ కుమార్ తమకు శస్త్రచికిత్స నిర్వహించారని, ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవగలుగుతున్నామని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం తమ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు వైద్య నిపుణులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని డాక్టర్ వినయ్ కుమార్ సూచించారు. రోగి ఆరోగ్య పరిస్థితి, మోకాలి సమస్య తీవ్రతను బట్టి తగిన శస్త్రచికిత్స విధానాన్ని నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.

# దాతల సహకారం మరువలేనిది విద్యార్థుల సౌకర్యాల కోసం 40 మంచాల అందజేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాదివాస్



నందిగామ పట్టణం అశోక్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సౌకర్యార్థం దాతల సహకారంతో సమకూర్చిన 40 మంచాలను కూటమి నేతలు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని వారి సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు విద్యార్థులు అందుబాటులోకి వచ్చిన ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే సౌమ్య ఆకాంక్షించారు విద్యార్థుల విద్యాభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో కూటమి నేతలు అధికారులు విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# లింగాలపాడు పాఠశాలల SMC చైర్మన్లుగా కోటయ్య పావని కళ్యాణి

ప్రజాదివాస్

లింగాలపాడు పాఠశాలల నూతన కమిటీలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు లింగాలపాడు పాఠశాలల ఎాిీజ చైర్మన్లుగా కోటయ్య పావని కళ్యాణి లింగాలపాడు ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల (ఎాిీజ) ఎన్నికలు పారదర్శకంగా పూర్తి నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎాిీజ) ఎన్నికలు నిర్వహించారు జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్‌గా జరుగుమల్లి కోటయ్య, వైస్ చైర్మన్‌గా మార్కాపుడి లక్ష్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎఔ) చైర్మన్‌గా నకిరేగంటి పావని వైస్ చైర్మన్‌గా కరిసా సాహితి మెయిన్ పాఠశాల చైర్మన్‌గా ఉప్పుతోళ్ల కళ్యాణి వైస్ చైర్మన్‌గా ఉప్పుతోళ్ల గోపి ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు వైస్ చైర్మన్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు మెరుగైన విద్యా వసతుల కల్పనకు కమిటీలు కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల మరియు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉమ్మనేని విక్రమ్ వడ్లమూడి పెద్ద



శీను దిగుమతి రాంబాబు చుంచు సూరిబాబు వడ్లమూడి చిన్న శీను కట్టుకూరి సూర్యం అమ్మినేని వేణు జనసేన నాయకులు జాబిశెట్టి మధుసూదన్ రావు మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అంగన్‌వాడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాదివాస్





నందిగామ కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న మిషన్ వాత్సల్య ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజనతో పాటు పలు కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ సీడీపీఓ జె లక్ష్మీభార్గవి తెలిపారు కంచికచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన 7వ జాతీయ పోషణ మాసం అంగన్‌వాడీ ఉత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నెలకు రెండు సామాజిక ఆధారిత కార్యక్రమాలతో పాటు బేటీ బచావో బేటీ పఢావో పోషణ్ భీ పఢాయి భీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు విజయబాబు అలియాస్ కళ్యాణ్ బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు అంగన్‌వాడీ ఉత్సవం కమిటీ కార్యక్రమం ఇన్‌చార్జి భారతీయ జనతా పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఎన్టీఆర్ జిల్లా దేవరకొండ రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వినతిపత్రం రూపంలో అందజేయాలని కోరారు

# పేదల సొంతింటి కల సాకారం కూటమి ప్రభుత్వంలో పట్టాల పండుగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాదివాస్



ఆంధ్రప్రదేశ్ లో ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదల కలకు కూటమి ప్రభుత్వం ముగింపు సీఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఇంటి పట్టాల పంపిణీనందిగామ పట్టణంలోని 20వ వార్డు అనాసాగరం 6వ వార్డులో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో ఆత్మీయంగా మాట్లాడారుఈ సందర్భంగా లబ్ధిదారులకు రేపు విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇంటి పట్టాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు ఎన్నో ఏళ్లుగా సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి వారి కలను సాకారం చేస్తోందని ఆమె పేర్కొన్నారుఇంటి పట్టాలు అందుకోబోతున్న లబ్ధిదారులు భావోద్వేగానికి గురై తమ ఎన్నో ఏళ్ల కల కూటమి ప్రభుత్వ హయాంలో సాకారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తంగిరాల సౌమ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమినేతలు లబ్ధిదారులు గ్రామస్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# నూతన జై హనుమాన్ డీజిల్ ఆటో యూనియన్ ఏర్పాటు



ప్రజాదివాస్
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో జై హనుమాన్ డీజిల్ ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకోగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి ఏఎంసీ చైర్మన్ గోళ్ళ తిరుపతి ఉప సర్పంచ్ గండ్ర ప్రదీప్ రావు మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి ఆలయ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ మూగల సతీష్ బందెల ఉదయ్ బుసర్తి గంగారం (చత్రపతి) మాజీ సర్పంచ్ బండమీది ముత్తయ్య లు హాజరు కాగా జై హనుమాన్ డీజిల్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియన్ వెలగటూర్ మండల గౌరవ అధ్యక్షులుగా హనుమాన్ల.నారాయణ ను అధ్యక్షులుగా సంఘ. రాజమౌళి (ముత్తునూరు ) ప్రధాన కార్యదర్శిగా కుశనపల్లి దుర్గయ్య ( రాంనూర్ ) ఉపాధ్యక్షులుగా నక్క ప్రసాద్ కోటేశ్వరరావు జాయింట్ సెక్రటరీగా మాదాసు అశోక్ మీరల రమేష్ బిడారి శ్రీనివాస్ కోశాధికారి, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ కుశనపల్లి నరసయ్య , సల్లూరి లచ్చయ్య, సైదం తిరుపతి, కర్ణ మామిడి శ్రీనివాస్, గాజుల సత్తయ్య, గుమ్మల రాజయ్య అంకం సురేష్,బండమీద శేఖర్, కుశనపెల్లి తిరుపతి లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జై హనుమాన్ డీజిల్ ఆటో ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు పాల్గొన్నారు

# మాధాపూర్‌లో కార్డ్ జూదంపై దాడి -10 మంది అదుపులో; 28,450 నగదు మరియు ప్లేయింగ్ కార్డులు స్వాధీనం



ప్రజాదివాస్
సెప్టెంబర్ 28న మాధాపూర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎూు) తో కలిసి, సిద్ధివినాయక నగర్‌లోని మూన్‌స్టోన్ సర్వీస్ అపార్ట్‌మెంట్, రూమ్ నం. 203లో కొంతమంది నగదు పందేలు కాస్తూ కార్డులు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం అందుకున్నారు.సమాచారం ఆధారంగా మాధాపూర్ పోలీసులు మరియు ఎూు సిబ్బంది పేర్కొన్న ప్రదేశంలో దాడి నిర్వహించగా, అక్కడ 10 మంది నగదు పందేలు కాస్తూ మూడు కార్డుల ఆట ఆడుతున్నట్లు గుర్తించారు. సంఘటనా స్థలంలోనే వారందరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ జూద కార్యకలాపాల నిర్వాహకుడిగా అజయ్ కుమార్ చింతపల్లి అనే వ్యక్తిని గుర్తించారు.సోదా మరియు స్వాధీనం ప్రక్రియలో భాగంగా పోలీసులు 28,450 నగదు మరియు 40 ప్యాకెట్ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.అదుపులోకి తీసుకున్న వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను మాధాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.జూద కార్యకలాపాల్లో పాల్గొనవద్దని, వాటికి సహకరించవద్దని మాధాపూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.మాధాపూర్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్

# మహిళను గాయపర్చిన వ్యక్తికి ఒక సంవత్సరం ఆరు నెలల జైలు శిక్ష



ప్రజాదివాస్
మహిళను గాయపర్చిన దండుగుల తిరుమల్ కు ఒక సంవత్సరం ఆరు నేలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ఆర్మూర్ అదనపు ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ పి.భవ్యశ్రీ తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్తే ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల గ్రామనికి చెందిన చెరుకు రాధ 20 వ తేది ఏప్రిల్ 2021 రోజున గ్రామ శివారులో ఆవులు మేపుతుండగా అదె గ్రామానికి చెందిన తిరుమల్ పాత కక్షలను మనసులో పెట్టుకొని, ఆమెను కట్టే తో విచక్షణ రహితంగా కొట్టగా అప్పటి ఎస్ఐ అసిఫ్ కేసు నమోదు చేసి ఛార్జ్ షిట్ కోర్ట్ లో వేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ ఏడుగురు సాక్షులను కోర్ట్ లో ప్రవేశపెట్టి నేరం రుజువు చేయడంతో జడ్జి భవ్యశ్రీ నిందితునికి ఒక సంవత్సరం ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ తీర్పు వెల్లడించారు.

# ఆర్మూర్ లో ఆర్ఎంపీ పిఎంపి ల 'అడ్డగోలు' వైద్యం..

# ప్రజల ప్రాణాలతో చెలగాటం!

**- కిరాణా దుకాణాలు గా మారిన ఆర్ఎంపి పిఎంపి వసూళ్లు**

ప్రజాదివాస్
ఆర్మూర్ మండలం మరియు గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆర్మూర్ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరైన అర్హతలు, అనుమతులు లేకుండానే క్లినిక్లను ఏర్పాటు చేసి, ఆసుపత్రుల తరహాలో చికిత్స అందిస్తున్నారనే విమర్శలు ఆర్మూర్ మండలంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన కేంద్రాలు అనధికార ఆసుపత్రులుగా వ్యక్తమవుతోంది. మారుతున్నాయనే ఆందోళన ఆర్మూర్ మండలం లో దాదాపు 40 మందికి పైగా ఆర్ఎంపీ పిఎంపి లు ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు మాత్రమే మారుమూల గ్రామాల్లో ఉదయం, సాయంత్రం తిరుగుతూ క్లినిక్ కే ఇల్లుగా మార్చారు ? ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు ప్రత్యేకంగా క్లినిక్లను ఏర్పాటు చేసుకుని వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పరిధి దాటి 'కార్పొరేట్' వైద్యం ఆర్మూర్ మండల పరిధిలో పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు నిబంధనలను ఉల్లంఘిస్తూ తమ పరిధికి మించి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణ జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలతో వచ్చే రోగుల నుంచి ఓపీ ఫీజుల పేరుతో వందల రూపాయలు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.కొన్ని క్లినిక్లలో అనధికారికంగా బెడ్లు ఏర్పాటు చేసి, రోగులకు సెలైన్లు ఎక్కించడం, ఐవీ క్యాన్యులాలు ఏర్పాటు చేయడం, వివిధ రకాల ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి చికిత్సలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రథమ చికిత్స అందించిన అనంతరం అవసరమైతే పీహెచ్సీ లేదా సంబంధిత ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి ఉండగా, కొందరు ఆర్ఎంపీ పిఎంపి లు తమ పరిధిని దాటి చికిత్స అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్లినిక్లలోనే ఫార్మసీలు.. ప్రిస్క్రిప్షన్ల దందా! కొన్ని ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల్లోనే మందుల దుకాణాలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో సొంత లెటర్హెడ్లపై ప్రిస్క్రిప్షన్లు రాస్తూ, తమ వద్దే మందులను విక్రయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రోగి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా అంచనా వేయకుండానే వివిధ మందులు, యాంటీబయాటిక్స్ వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన వైద్య పర్యవేక్షణ



లేకుండా చికిత్స చేయడం వల్ల రోగుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

ఆర్మూర్ మండలం లో నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత వైద్యారోగ్య శాఖ అధికారులు, స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్లపై తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్నట్లు, అనుమతులు లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా కోరుతున్నారు. తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్టోబర్ 4న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు

**- నిజామాబాద్ హరిచరణ్ పాఠశాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్**

ప్రజాదివాస్
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు అక్టోబర్ 4న నిర్వహించనున్నారు. నిజామాబాద్ బస్టాండ్ సమీపంలోని హరిచరణ్ పాఠశాలను పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన పోస్టర్‌లో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.ఈ ఎన్నికల్లో సేవా భారతి ప్యానల్ పేరుతో 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థులకు కేటాయించిన సీరియల్ నంబర్లను కూడా అందులో పేర్కొన్నారు. అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.4. బగుల రంజిత్ సింగ్6. చౌహాన్ బాలాజీ8. దీకొండ యాదగిరి10. ఈ. శీనా నాయక్12. జెస్సు అనిల్‌కుమార్14. కెంపుల నాగరాజు15. కొండ సత్యప్రసాద్18. మల్లెపుల జగన్ మోహన్ గౌడ్19. మింకీ వేణుగోపాల్20. ముజ్జా లక్ష్మణ్‌రావు23. పద్మ సుభాష్24. పోతంకర్ లక్ష్మీనారాయణ25. పురుషోత్తం రెడ్డి.పీ26. రాజులదేవి రవినాథ్29. యెండల సుధాకర్ బ్యాలెట్ పేపర్‌లోని సీరియల్ నంబర్లే అభ్యర్థుల గుర్తింపు సంఖ్యలుగా ఉంటాయని పోస్టర్‌లో స్పష్టం చేశారు. ఎన్నికల రోజున ఓటర్లు తమకు సంబంధించిన ఓటింగ్ వివరాలను పరిశీలించుకుని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఎన్నికల నేపథ్యంలో ఆయా ప్యానళ్ల అభ్యర్థులు, మద్దతుదారులు ఓటర్లను



కలుస్తూ తమ అభ్యర్థిత్వాన్ని వివరిస్తున్నారు. అక్టోబర్ 4న జరిగే పోలింగ్‌తో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తికానుంది."బ్యాలెట్ పేపర్‌లో తప్పనిసరిగా 15 మంది సభ్యులకు టిక్ గుర్తు పెట్టాలి. 15 మందికి కంటే ఎక్కువ మందికి లేదా 15 మందికి కంటే తక్కువ మందికి టిక్ చేస్తే ఆ ఓటు చెల్లదు (ఇన్వాలిడ్ అవుతుంది)."

# మల్కాజ్‌గిరి ప్రభుత్వ దవాఖానాకు 'మిత్సుబిషి' మహత్తర సాయం: అత్యాధునిక వైద్య పరికరాల వితరణ

ప్రజాదివాస్
ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయడమే ధ్యేయంగా మల్కాజ్‌గిరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (++ు) లో మంగళవారం ఒక విశిష్ట కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం జరిగింది. "మెడికల్ ఎక్విప్‌మెంట్ సపోర్ట్ ద్వారా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రుల బలోపేతం" అనే ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మిత్సుబిషి ఎలివేటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ఆర్థిక సహాయం అందించగా, జేకేఎస్ (జీఖూ) స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా వ్యవహరించింది.పేద ప్రజలకు మరింత నాణ్యమైన, సరసమైన వైద్య సేవలను అందించేందుకు వీలుగా మిత్సుబిషి సంస్థ ఆసుపత్రికి పలు అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. ఈ కొత్త పరికరాలను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ చిన్న నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిత్సుబిషి ఎలివేటర్స్ రీజినల్ హెడ్ ముహ్యిద్దీన్ అబ్దుల్ కాదర్, జీఖూ



చీ+ూ సీఈఓ నిధిల్ వర్గీస్ లు ప్రారంభించారు.

**అందజేసిన ముఖ్యమైన వైద్య పరికరాలు ఇవే:**

-బైఫాసిక్ డీఫిబ్రిలేటర్ (గుండె అత్యవసర చికిత్సకు ఉపయోగపడే పరికరం)
- సీటీజీ (జు+) మెషిన్ (గర్భిణీలు, పుట్టబోయే బిడ్డ గుండె వేగాన్ని పర్యవేక్షించే పరికరం) - ఓటీ ట్విన్-డోమ్ ఎల్ఈడీ లైట్లు (ఆపరేషన్ థియేటర్‌లో ఉపయోగించే ఎలిగాన్స్ సిరీస్ లైట్లు) - వర్టికల్ స్టెరిలైజర్ - 16 ఐ 24 (వైద్య పరికరాలను క్రిమిరహితం చేసే యంత్రం) - ఓటీ టేబుల్ (సి-ఆర్మ్ కాంపాటబుల్, హైడ్రాలిక్ ఆపరేషన్ థియేటర్ టేబుల్) ఈ సందర్భంగా



ఆసుపత్రి వైద్య బృందం మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రికి మిత్సుబిషి సంస్థ, జేకేఎస్ ఎన్జీవోలు చేసిన సాయం ఎంతో అభినందనీయమన్నారు. ఈ అత్యాధునిక పరికరాల వల్ల అత్యవసర సమయాల్లో రోగులకు వేగంగా, మెరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ కిషోర్, డాక్టర్ పి. వినోద్, పీఆర్ఓ డాక్టర్ గిరిధర్ నాయక్, డాక్టర్ అమరావతి,అసిస్టెంట్ డైరెక్టర్ కేపే రమేష్, మిత్సుబిషి మరియు జేకేఎస్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.